**A report on participation of Telangana delegation led by Sri. Jogu Ramanna, Hon'ble Minister for BC Welfare, EFS&T, Govt of Telangana, India, during COP-13 held at Moon Palace Hotel, Cancun, Mexico, 8/12/2016 to 16/12/2016**

---

Sri. Jogu Ramanna, Hon'ble Minister for BC Welfare, EFS&T, Govt of Telangana State, India and Dr. C. Suvarna, IFS, Member Secretary, Telangana State Biodiversity participated in 5th Global Biodiversity Summit of Cities and Sub-national Governments and shared the insights on the importance of the Biodiversity and implementation of the Biological Diversity Act in India. The Mayors, Secretaries, Governors, Ministers and Heads of CBD delegations were present in this high level Round Table meeting.

The Hon'ble Minister explained about the achievements of Telangana State related to Biodiversity conservation and achieving the Aichi Biodiversity targets of CBD like "Telangana Ku Haritha Haram (Green garland for Telangana)" for taking massive planting activities to increase the green cover of the state having a direct impact on biodiversity. He also explained that Govt of Telangana declared a fresh water body "Ameenpur lake" which is visited by migratory birds as a "biodiversity heritage site", banned Chinese manza to be used for preparing kites to protect the bird life and declared Murrel as state fish so that native fish are encouraged in water bodies of the city and peri-urban areas.

He also explained about the major initiatives taken up by the Government of Telangana to protect the biodiversity in the state viz; formation of Biodiversity management committees, preparation of Peoples' biodiversity registers, documentation of Rare, Endangered and Threatened species, traded bio-resources etc.

The Hon'ble Minister mentioned that the Hyderabad is a hub for bio-resource based Seed, Pharma, Ayurveda and bio-tech industries and this city is a key point in forward-backward linkages by way of providing platform for the trade. He informed the participants that a biodiversity management committee at Hyderabad city and prepared the city bio-diversity Index.

**The Hon'ble Minister suggested that**;

- There should be better understanding of the legal interpretation of the Bio-diversity related Acts and Rules and trade linkages
- More awareness has to be brought among various stakeholders to conserve urban bio-diversity especially in the fresh water bodies, urban forests and national parks and regulation of the trade to reduce pressure on natural bio-resources
- Telangana Government would take all measures to conserve and enhance bio-diversity in cities and Municipalities.

He thanked the Government of Mexico and ICLEI once again for giving me this opportunity.







***Participation in the UNDP & NBA side event** held on Access Benefit Sharing mechanism on 14/12/2016.*

Sri. Jogu Ramanna, Hon’ble Minister for BC Welfare, EFS&T, Govt of Telangana State, India and Dr. C. Suvarna, IFS, Member Secretary, Telangana State Biodiversity Board participated in the side event of UNDP-NBA and briefed about the achievements of Telangana State Biodiversity Board like establishment of Telangana State Biodiversity Rules and formed Biodiversity management committees at village and Municipality levels, preparing People’s Biodiversity Registers in 70 biodiversity rich areas of Telangana State, documentation of traded bio-resources, and entering into 15 ABS agreements. A case study facilitated and developed by Telangana State Biodiversity Board which has won the UNDP India Biodiversity Awards 2016 for successful ABS mechanism was presented by Dr C. Suvarna. She also explained about the facilitation of registration of farmers’ varieties and initiation of research on agro-bio diversity.

The Hon’ble Minister also informed that Government of Telangana is extending good support to State Biodiversity Board in implementing various provisions of the National Biodiversity Act and Access Benefit Sharing guidelines. He also ascertained that Govt. would further encourage the bio-resource based industries by coordinating with different departments like Agriculture, Ayush etc., for entering into ABS agreements for establishing local biodiversity fund in the villages which will help in safeguarding the biodiversity in the villages and towns.

***<u>Interaction</u> during the conference days with key officials on bio-diversity related matters to understand what is happening in other countries:***

- CBD officials
- ICLEI officials
- MOEF, NBA and UNDP officials
- NGOs like BNHS, CEE, Ankush, Brahmakumaris Foundation on environmental initiatives, Youth network for environment & bio-diversity etc.
- Government of Mexico officials
- Govt. officials of Singapore, Turkey, China and Brazil
- Discussions with several bio-diversity experts like Mr Balakrishna Pisupati, ex-Chairman, NBA, Mr Unnikrishnan, United Nations University etc.

***<u>Presentations</u>*** were made by Member Secretary in (a) ICLEI Summit on Bio-diversity heritage site declaration experience from Telangana and, (b) in UNDP-NBA side event on case study from Telangana on Access Benefit Sharing.

***<u>Field visits:</u>***

Mangrove forests of Cancun, Tulum National Park (flora, fauna and aquatic life forms), X CAR botanical gardens, orchids gardens, Bromelia gardens, Aquarium, wildlife (native birds and animals) to observe the bio-diversity of Mexico and the measures taken to conserve the bio-resources and the eco-tourism combining the natural resources management and archaeological sites

***<u>Learnings:</u>***

- Sharing of experiences and mutual understanding of those experiences
- Understanding various case studies, research studies and policy initiatives for implementing relevant themes/points in Telangana context
- Finding out scope for future collaborations with relevant organizations/individuals (policy makers or experts)




Resources
SATREPS* PROJECT





ఈనాడు
E-PAPER

December 19, 2016



# జీవ వైవిధ్యం.. జిల్లాకు ప్రాధాన్యం



జీవవైవిధ్య సదస్సులో పాల్గొన్న దేశాల జాతీయజెండాల్లో భారతదేశ త్రివర్ణపతాకాన్ని చూపిస్తున్న మంత్రి రామన్న

మెక్సికోలో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో రాష్ట్రం తరఫున పాల్గొన్న మంత్రి జోగు రామన్న పర్యావరణ పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ప్రపంచస్థాయిలో జరిగిన ఈ సదస్సుకు దేశం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులే పాల్గొన్నారు. జీవవైవిధ్య కమిటీల నియామకంలో ముందున్న రాష్ట్రాన్ని పురస్కారానికి ఎంపికచేసి మంత్రి రామన్నకు జ్ఞాపికను అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో వారసత్వ పశుసంపద క్షేత్రం ఏర్పాటుపై గతంలోనే జీవవైవిధ్య సదస్సులో తీర్మానం చేసిన విషయం సదస్సులో చర్చకొచ్చింది.

మంత్రి రామన్న పర్యటన ముగించుకొని వచ్చిన నేపథ్యంలో ఆయన పర్యటన విశేషాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం 16వ పేజీలో..

© 2016 all rights reserved

ఈనాడు E-PAPER

December 19, 2016



వివిధ దేశాల ప్రజాప్రతినిధులతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి రామన్న

# స్వదేశీ విధానానికే పెద్దపీట

## ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ✦ మంత్రి రామన్న మెక్సికో పర్యటన విశేషాలు

ఈనాడు ప్రత్యేకం

**ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే:**

"ఏ రంగంలో చూసినా విదేశీ పోకడలతో ముందుకెళ్తున్నారు.. వ్యవసాయాన్నే చూసుకుంటే విదేశీ విత్తనాలు మొదలు రసాయన క్రిమిసంహారక మందులను వాడడంతో దుష్పరిమాణాలు వస్తున్నాయి. ఇలా ప్రతి రంగంలోనూ కాలుష్యం జడలు విప్పడంతో జీవరాశుల జీవానికి మనుగడ కష్టమవుతోంది. అందువల్ల స్వదేశీకి పెద్దపీట వేసి జీవులకు రక్షణ కలిగించేలా చర్యలు చేపడతాం"అని ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో మంత్రి జోగురామన్న అన్నారు. మెక్సికోలో ఈ నెల 10 నుంచి 16 వరకు వారంరోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో ఆయన రాష్ట్రం తరఫున హాజరయ్యారు. ఆదివారం స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయన తన పర్యటన పూర్తి వివరాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు. ఆ వివరాలు ఇలా..

వివిధ రంగాల్లో వస్తున్న కొత్త విధానాలతో పలు దుష్పరిణామాలు సంభవిస్తుండడంతో గతంలో ఉన్న స్వదేశీ విధానాలతో కలిగిన ప్రయోజనాలకనుగుణంగా వాటికి ప్రాధాన్యమివ్వాలని సదస్సులో చర్చించామని మంత్రి రామన్న తెలిపారు. ఆయన ఏమన్నారంటే..మన దేశంలో పిచ్చుకలు ఇతరాత్ర పక్షాదులు కనుమరుగవుతున్నాయనేది మనం చూస్తున్నాం. ఇటువంటి విషయాలన్నింటిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై సలహాలు సూచనలు తీసుకున్నాం. ప్రత్యేకంగా వివిధ దేశాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడంతో ఒకరి అనుభవాలు ఒకరు అందింపుచ్చుకున్నాం. దీనికనుగుణంగా పశుసంపద, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ అనుకూలంగా ఉండే పద్ధతులను అవలంబించనున్నాం. తెలిసిన కొత్త విషయాలు అన్ని ఆచరణలో పెడతాం.

### ఆదిలాబాద్‌లో వారసత్వ పశుజాతుల క్షేత్రం ఏర్పాటు

జిల్లాలో మొదటిసారిగా స్వదేశీ గోజాతి 'జరి' రకాన్ని 2012లో గుర్తించారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో జరిగిన జీవవైవిధ్య సదస్సులోనే దీనిపై తీర్మానం చేశారు. నార్నూరు మండలంలోని ఈ గోజాతి సంపదను పెంపొందించాలని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ కౌన్సిల్ - జాతీయ జంతు జన్యు వనరుల బ్యూరో డివిజన్ ఆధ్వర్యంలో నిర్ణయించారు. దశాబ్దాల నుంచి తెలంగాణ సంప్రదాయంలో ఆర్థిక సాంఘిక వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తున్న పశు సంపదను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఆ సమయంలో జరిగిన సదుస్సులోనే ఆదిలాబాద్‌లో 'వారసత్వ పశుజాతుల క్షేత్రం' కోసం రూ.300 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత నిధుల విడుదల గురించి అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఈ తీర్మాన విషయం కూడా మెక్సికో సదస్సులో చర్చకొచ్చింది. రాష్ట్రప్రభుత్వం తరఫున త్వరలో ఢిల్లీ వెళ్లి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసి విన్నవిస్తాం. నిధులు విడుదలైతే స్వదేశీ ఆవుల జాతిని ఉత్పత్తి చేసేందుకు అవకాశం కూడా ఉంటుంది. ఇతరాత్ర స్వదేశీ పశు సంపదను కాపాడుకోవచ్చు. మహారాష్ట్ర సరిహద్దున ఉండడంతో అక్కడుండే మేలు జాతి కాందార్ ఆవు రకాన్ని జాతీయ వ్యవసాయ పరిశోధన కౌన్సిల్ గుర్తించింది. నిధులు విడుదలైతే ఆవులు, మేకలు, కోళ్లు ఇతర అన్నిరకాల పశుసంపదను కాపాడుకోవచ్చు.

### సేంద్రియ వ్యవసాయానికే ప్రాధాన్యం..

ఎక్కడ చూసినా రసాయనిక మందులతోనే వ్యవసాయం చేస్తుండడం కనిపిస్తోంది. ఈ పద్ధతిని మార్చేందుకు ప్రయత్నించాలని సదస్సుల్లో సూచించారు. దీనికగనుగుణంగానే సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపేలా కార్యక్రమాలు చేపడతాం. ప్రకృతి వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందని వివరిస్తాం. దాని వల్ల కలిగే ప్రయోజనాలు, పంట గిట్టుబాటు ఇతరాత్ర అంశాలపై అవగాహన కల్పించి ఆ దిశగా ముందుకెళ్తాం.

### దేశం నుంచే హాజరైంది మన రాష్ట్రమే..




జీవవైవిధ్య సదస్సు స్వాగతోరణం వద్ద మంత్రి రామన్న దంపతులు

కొత్తపుంతలు తొక్కుతున్న కాలుష్య భూతాన్ని అరికట్టి ప్రాణం ఉన్న ప్రతి జీవరాశి నాశనం కాకుండా బతికేలా చేసేందుకు ఎవరి బాధ్యత ఎంత? ఇందులో ప్రభుత్వాల పాత్ర? ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం? ప్రజలకు ఏవిధమైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి? వారి భాగస్వామ్యం? ఇతరాత్ర విషయాలపై చర్చించేందుకు మెక్సికోలో 196 దేశాలతో జరిగిన జీవవైవిధ్య సదస్సుకు దేశం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులం మాత్రమే హాజరయ్యాం. ఇది కూడా మనకు కలిసొచ్చింది. వివిధ దేశాల ప్రతినిధులతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడేందుకు అనుకూలించింది. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సదస్సులో వెల్లడించేందుకు అవకాశం లభించింది. దీంతోపాటు ఒక ఉద్యమంలా సాగుతున్న హరితహారం కార్యక్రమం తీరుతెన్నులను వివరించడంతో ప్రశంసలు వచ్చాయి.

### ఐచ్చి కూటమిలో భాగస్వామ్యం

జీవవైవిధ్యంపై చర్చించేందుకు కెనడాలోని ఐచ్చి రాష్ట్రంలో ఏర్పాటుచేసిన అక్కడి ఆరు రాష్ట్రాల కూటమిలో భారతదేశం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం కల్పించాలని స్వయంగా కోరాను. దీనికి అక్కడి నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు. మనకు భాగస్వామ్యం లభిస్తే జీవవైవిధ్యం కోసం కొత్త తరహాలో సూచనలు రావడంతోపాటు దేశీయమైన ఉత్పత్తుల కోసం పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం లభిస్తుంది.



కెనడాలోని ఐచ్చి రాష్ట్రంలో జీవవైవిధ్య కూటమిలో తెలంగాణ రాష్ట్రానికి భాగస్వామ్యం కల్పించాలని వినతిపత్రం అందజేస్తు

### తెలంగాణ రాష్ట్రానికి పురస్కారం

జీవవైవిధ్య కమిటీల నియామకాల్లో రాష్ట్రం మొదటిస్థానంలో ఉంది. ముఖ్యంగా కాలుష్యాన్ని వ్యాపింపజేస్తున్న పరిశ్రమలను అరికట్టేందుకు పారిశ్రామికవేత్తలకు ఈ కమిటీల్లో భాగస్వామ్యం కల్పించాలి. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 1500 గ్రామాల్లో ఈ కమిటీలు వేసి పారిశ్రామికవేత్తలకు చోటు కల్పించింది. దీంతోనే జీవవైవిధ్యంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నందుకు మెక్సికోలో తెలంగాణ రాష్ట్రానికి పురస్కారం కూడా అందజేశారు. ఇది మన రాష్ట్రానికే గర్వకారణం.

© 2016 all rights reserved